నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 28 మే 2023

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

రైతు సమితి సభ్యులు దేవి రవీందర్



నవ తెలంగాణ-గజ్వేల్

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, రైతు సమితి సభ్యులు దేవీ రవీందర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సంబంధిత శాఖ సిబ్బందికి సూచించారు. రైతులు అసలే నష్టపోయి ఉన్నారని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో చెప్పినట్టు ఆయన పేర్కొన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా అధికార సిబ్బంది సహకరించాలని ఆయన సూచించారు. గోనె సంచులు లేని చోట వెంటనే తెప్పించాలని రైస్ మిల్లర్స్ పూర్తిస్థాయిలో రైతులకు సాయం చేయాలని ఆయన కోరారు. రైతు వడగళ్లతో నష్టపోయి ఉన్నారని మార్కెట్ తెచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

నకిలీ విత్తనాలపై సరిహద్దుల్లో తనిఖీలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

నకిలీ ఎరువులు, విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుంది. అందులో భాగంగానే శనివారం హుసేల్లి శివారులోని కర్ణాటక సరిహద్దులో గల చెక్ పోస్ట్ దగ్గర ట్రాన్స్‌పోర్ట్ బృందం, వ్యవసాయ శాఖ, పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. నకిలీ విత్తనాలు గానీ, ఎరువులు గానీ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌పోర్ట్ బృందం హెచ్చరించింది. అలాగే న్యా ల్కల్, గంగావార్‌లో గల ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు, పెస్టిసైడ్స్‌ను ట్రాన్స్‌పోర్ట్ బృంద అధికారి పుష్ప రాణి, మండల ఏవో పోలీసులు పరిశీలించారు. నకిలీ విత్తనాలు గానీ, గడువు ముగిసిన విత్తనాలు లేదా ఎరువులు గానీ విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మే ముందు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. తనిఖీల్లో పాల్గొన్న వారిలో ట్రాన్స్‌పోర్ట్ బృందం టీం పుష్ప రాణి, అంబాజీ, మండల వ్యవసాయ అధికారి లావణ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

నవతెలంగాణ -గజ్వేల్

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు శనివారం గజ్వేల్ పట్టణంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో భారీగా ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ఇంద్ర పార్క్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం చేపట్టడంతో పాటు పట్టణంలో పలు అనాథ ఆశ్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పాలు పంపిణీ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు సన్నద్ధం చేస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వరకు ఎన్టీఆర్ చిత్రపటాలతో అలంకరిస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని శుభ్రం చేసి శత జయంతి ఉత్సవాలకు సిద్ధం చేస్తున్నారు.



ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ వర్ధంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తాలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెడం లింగమూర్తి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, కృష్ణ స్వామి, వేన్న రాజు తదితరులు పాల్గొన్నారు.



చేర్యాల : మాజీ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా శనివారం చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముస్త్యాల తార-యాదగిరి, ఓబీసీ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుడిగె రమేష్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు కూరపాటి మధుసూదన్, కాటం శ్రీనివాస్, పిన్న మౌళి, వెలగల దుర్గయ్య, ఐత శ్రీనివాస్, గుస్క కృష్ణ, కూరెళ్ల యాదగిరి, చింతల మల్లేశం, తుమ్మలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీకి పరామర్శ సోలిపేట సుజాత పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

ఇటీవల దుబ్బాక జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరా మర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమ్మ లేనిలోటు తీరనిదన్నారు. సోలిపేట వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనా విజయాలను ప్రజలకు వివరించాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి కోరారు. శనివారం సిద్దిపేటలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ప్రతి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాలనపై మహాజన్ సంపర్క్ అభియాన్ పేరుతో నెల రోజులపాటు పార్టీ ప్రత్యేక ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్రోగ్రామ్‌లలో బిజెపి శ్రేణులు విస్తృతంగా పాల్గొని, పార్టీ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అంతులేని అవినీతికి పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజా సమస్యలపై బీజేపీ శ్రేణులు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రరావు, వంగ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, గుండ్ల జనార్ధన్, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నరేష్, రుద్రోజు శివకు మార్, వేణుగోపాల్, గాడిపల్లి అరుణ రెడ్డి, బైరి శంకర్,శ్రీనివాస్ సత్యనారాయణ, ఎల్లయ్య, సంతోష్, దాబా నరేష్, కిషోర్, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌కు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేవైఎం గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల కాలంలో యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన తర్వాత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశించిన తెలంగాణ యువతకు, మల్లన్న సాగర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు, యువతకు ఎలాంటి ఉపాధి కల్పించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారన్నారు. యువత విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేవైఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం యువతకు అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ స్వయం ఉపాధి దిశగా ముందుకు తీసుకెళ్లడం జరుగు తుం న్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి డాకాని అనిల్, బీజేవైఎం నాయకులు నీరుడి వెంకట్, నీరుడీ భరత్ ,గొడుగు సంతు, మన్నె రాకేష్,బండారి రాజు, నీరుడి అక్షిత్ , మన్నె చింటు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 ఏండ్ల పాలనపై మే 30 నుంచి జూన్ 30 వరకు మహా జన్ సంపర్క్ అభియాన్ నెలరోజులపాటు పార్టీ ఇచ్చిన సంబంధిత కార్యక్రమాలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నూనవత్ మోహన్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి రామంచ మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుధాకర్, మండల ఉపాధ్యక్షులు, మడక రవికుమార్, జంగపల్లి శ్రీనివాస్, మోటే ఐలయ్య, దాసరి కృష్ణ, మండల కార్యదర్శులు చెరుకు సంపత్ కాశబోయిన సుమన్, చొక్కం గణేష్. ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గొర్ల రమేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీగా గూడెం.. ఎమ్మెల్యేగా నీలం..!

- దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్‌రెడ్డి పోటీ
- మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పేరు పరిశీలన
- ముదిరాజ్ కోటాలో నీలం మధుకు పటాన్‌చెరు టికెట్
- సమాలోచనలు చేస్తున్న అధిష్టానం... త్వరలోనే స్పష్టత

'ఉమ్మడి మెదక్ జిల్లాలో గెలుపు వీరులెవ్వరనే విషయాలపై బీఆర్ఎస్ అధిష్టానం ఆరాతీస్తోంది. ఏ స్థానం నుంచి ఎవర్ని నిలిపితే గెలుపు సులువు అవుతుందనే అంచనాలేస్తోంది. ఆర్థిక, సామాజిక, స్థానిక అంశాలను బట్టి అభ్యర్థుల ఎంపిక చేసే అవకాశముంది. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పు ఉంటుందనే చర్చ నడుస్తోంది. ఎంపీగా ఉన్న వాళ్లు ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్యేల్లో కొందర్ని ఎంపీగా పోటీ చేయిస్తే ఫలితాలు ఎలా ఉంటాయనే సమాలోచనలు చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న దుబ్బాకతో పాటు రెండు ఎంపీ, 10 ఎమ్మెల్యే స్థానాలను క్లీన్ స్వీప్ చేసేందుకు బీఆర్ఎస్ గెలుపు గుర్రాలను స్వారీకి సిద్ధం చేస్తోంది.'

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మెదక్ ఎంపీ అభ్యర్థిగా మహిపాల్‌రెడ్డి పేరు పరిశీలన



వచ్చే ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి కాకుండా మరోకర్ని బరిలోకి దించే అవకా శముంది. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. ఇప్పటికే అధిష్టా నం సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఎంపీ పార్లమెంట్ నియోజకవర్గమంతటా కాకు ండా కేవలం దుబ్బాక నియోజక వర్గంపైనే ఆయన కేంద్రీ కరించి పనిచేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గత పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రభాకర్‌రెడ్డి లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. తిరిగి ఆ స్థానాన్ని బీఆర్ఎస్ భారీ మెజార్టీతో దక్కించు కోవాలని చూస్తుంది. అందుకే బలమైన అభ్యర్థిని బరిలో దించాలని చూస్తోంది. ఆర్థిక వనరులతో పాటు సామాజిక పలుకు బడి కల్గిన అభ్యర్థి అయితేనే బాగుంటు ందని, అందు కు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేరును పరిశీలించాలని ముఖ్య నాయకులు కేసీఆర్ దష్టికి తీసుకెళ్లారు. పటాన్‌చెరు నుంచి రెండు పర్యాయాలు బీఆర్ ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన మహిపాల్‌రెడ్డికి ఆర్థిక వన రులు పుష్కలంగా ఉన్నాయి. రెడ్డి సామాజికత కూడా కలి సొస్తుందంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ ఎస్ బలమైన పార్టీగా ఉంది. గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నందున మహిపాల్‌రెడ్డి కూడా ఒప్పుకునే అవకాశం లేక పోలేదంటూ చర్చ నడుస్తోంది. ఎంపీలు, ఎమ్మెల్సీల్లో కొందరు అసెంబ్లీ బరిలో దిగాల్సి వస్తుందని సీఎం కేసీఆర్ ఇప్ప టికే పార్టీ ముఖ్యుల సమావేశాల్లో ప్రతిపాదన చేసి ఉన్నారు.

పటాన్‌చెరులో నీలం మధుకు ఛాన్స్...

పటాన్‌చెరు నియోజకర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్‌రెడ్డిని మెదక్ ఎంపీ అభ్యర్థిగా పంపి అక్కడి నుంచి నీలం మధుకు అవకాశం ఇవ్వాలని అధిష్టానం పరిశీలి స్తున్నట్లు తెలుస్తోంది. దుబ్బా కలో బీజేపీ ఓడించాలంటే బీఆర్ఎస్ తర పున బలమైన అభ్యర్థిని బరిల ోకి దించేందుకు ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మె ల్యేగా పోటీ చేయించ నున్నారు. అదే జరిగితే ఎంపీగా మహి పాల్‌రెడ్డి పోటీ చేయాల్సి వస్తుంది. దుబ్బాక ఎమ్మెల్యే స్థానం తో పాటు మెదక్ ఎంపీ స్థానం కూడా బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల్ని పరిశీలిస్తున్నందున పటాన్‌చెరు లోనూ గెలుపుకు అవకాశమున్న అభ్యర్థినే బరిలోకి దించ నుంది. మహిపాల్‌రెడ్డి తర్వాత బీఆర్ఎస్‌లో బలమైన నాయ కుడుగా నీలం మధు ఉన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు పలు సేవాకార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గమంతా తిరుగుతున్నారు. ఇటు ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకు డుగా చిట్కుల్ ఏకగ్రీవ సర్పంచ్‌గా నీలం మధుకు మంచి పేరుంది. బీసీల్లో ముదిరాజ్‌లకు వచ్చే ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వా ల్సి వస్తున్నందున అది పటాన్‌చెరులో నీలం మధుకే అవకాశం దక్కే ఛాన్స్ ఉందంటున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ముదిరాజుల ఓట్లు అధికంగా ఉన్నాయి. అక్కడ కాంగ్రెస్, బీజేపీ నుంచి కూడా బీసీ అభ్యర్థులే పోటీ చేయనున్నందున బీఆర్ఎస్ కూడా బీసీనే బరిలో దించాలని చూస్తుంది. ఈటల రాజేందర్ బీజేపీలో చేరినందున ముది రాజ్‌కు బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇచ్చే అవకాశముంది. పటాన్ చెరులో నీలం మధుకు బీఆర్ఎస్ టికెట్ ఇస్తే రాష్ట్రమంతటా ముదిరాజ్‌లను ఆకర్షించే అవకాశం బీఆర్ఎస్‌కు దక్కుద్ది.





సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి
- నంగునూర్‌లో సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు

ఐకేపీ వీవోఏలా సమస్యలను పరిష్కారం చేయాలని, సమ స్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో ఐకేపీ వివోఏల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీవోఏల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అధికారులు వీవోఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. కనీస వేతనం ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు. వివోఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలను విన్నవించి పరిష్కా రం దిశగా కృషి చేయా లన్నారు. శాంతియుతంగా జరుగు తున్న సమ్మెను ఆటంకం కలిగించాలని చూస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, వీఓఏల నాయకులు విజయ్ కుమార్, అయోధ్య, జహీరోద్దీన్, వెంకటలక్ష్మి, రేణుక, ఉమా, రమ, సులోచన, రాజు, లక్ష్మారెడ్డి, పర్శరాములు, శ్రీశైలం, వెంకటేశం, భాగ్య లక్ష్మి, లక్ష్మి కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి కావాలి

- లారీల కొరత లేకుండా చూడాలి
- ట్యాబ్ ఎంట్రీ వేగవంతంగా చేయాలి.
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి పై శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున, త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలకు సూచించారు.అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే లోడ్ చేసి రైస్ మిల్లులకు రవాణా చేయాలని, కచ్చితంగా ట్రక్ షీట్ ఉండాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతానికి కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు పంపడం విషయంలో కేంద్రాల ఇన్చార్జీలు, సూపర్వైజరీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని, జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. రైస్ మిల్లులలో ధాన్యం దించుకోవడంలో జాప్యం జరగరాదని, మిల్లర్లు ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఎక్కడా లారీల కొరత రాకూడదని, ధాన్యం రవాణాకు లారీల సమస్య ఉన్నచోట తహసిల్దార్, ఎంవిఐ, పోలీస్ అధికారులు వాహనాల కొరత లేకుండా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు భరోసానివ్వాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్‌డిఓ, డీఎస్‌ఓ, జిల్లా వ్యవ సాయ శాఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి, డిసిఓ, రెవిన్యూ డివిజనల్ అధికారులు,తహశీల్దార్లు, ఏడిఏలు, ఏఓలు, రైస్ మిలర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, ప్యాక్స్ సి ఈ ఓ లు, ఆయా శాఖల క్షేత్ర పరిధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ సెంటర్‌లో అగ్నిప్రమాదం

- పొగతో నిండిన కాలనీలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ రోడ్డులో గల మున్సిపల్ డ్రై రిసోర్సెస్ సెంటర్ (డంపింగ్ యార్డులో)లో అగ్ని ప్రమాదం జరిగి.. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పొగ మొత్తం కమ్ముకోవడంతో.. స్థానికులు ఉలిక్కిపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ప్రజల నుంచి సేకరించిన పొడి చెత్తను ఇక్కడ నిల్వ చేస్తారు. ఇది ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా, వారు పొడి చెత్తను, కవర్లను డీసీఎంలోకి ఎక్కిస్తుండగా వాహనం వెనుక నుంచి పొగ రావడాన్ని అక్కడున్న పనివారు చూశారు. మంటలు ఆర్పడానికి ప్రయత్నించగా మంటలు వ్యాప్తి చెందడంతో అక్కడ పని చేసే పని వారు బయటకు పరిగెత్తారు. మంటలు వ్యాప్తి చెందిన సుమారు గంట తర్వాత ఫైర్ ఇంజన్లు వచ్చి సహాయక చర్యలను చేపట్టాయి. ఈ ప్రమాదంలో ఒక డీసీఎం , బేల్లింగ్ మిషన్లో, కాన్వాయర్ బెల్టులు, కంపాక్టర్లు కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. బ్యాగులు, అందులో ఉన్న డబ్బులు, సెల్ ఫోన్ కాలిపోయినట్లు మహిళా కూలీలు తెలిపారు. దుబ్బాక నుంచి కూడా మరో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పడానికి సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ శ్వేత సంఘటన స్థలానికి చేరుకునే వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిలు సంఘటన స్థలం చేరుకుని మంటలు ఆర్పడంలో తమ మంతు కృషి చేశారు. మంటలు ఆర్పిన సమయంలో ఎక్కువగా పోగా రావడంతో చుట్టుపక్కల కాలనీ వాళ్లకు కొంతవరకు ఇబ్బంది కలిగింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలవాల్సి ఉంది.



ప్రతిష్టాపనోత్సవాల కోసం ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహించతలపెట్టిన నవగ్రహ, బొడ్రాయి, లింగమయ్య, ఊరడమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవా లకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ బృందం, యాదవ సంఘం ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతిష్ట మహోత్సవాలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలకు సంబంధించిన విశేషాలను ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా నవగ్రహ, బొడ్రాయి, లింగమయ్య, ఊరడమ్మ, గాలి పోచమ్మ విగ్రహాలను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నీలం సంజీవ,వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సర్వయ్య మల్లేష్ ,యాదవ సంఘ సభ్యులు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

రూ.64 లక్షల బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని అంతర్గామా తండా గ్రామానికి ట్రైబల్ వెల్ఫేర్ కింద మంజూరైన రూ.64 లక్షలతో నూతనంగా నిర్మించే 1 కిలోమీటర్ బి.టి రోడ్డు నిర్మాణ పనులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేసి.. నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను చేపడుతున్నదన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు రహదారులు ఉండాలని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి రహదారులు నిర్మిస్తున్నామ న్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు క్రీడా ప్రాంగణం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూప రేఖలే మార్చారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాండా గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీలు రాఘవరెడ్డి, నర సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్, సర్పంచ్ రవి, మాజీ ఎంపిటిసి రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రయాణించాలి

- రఘోత్తంపల్లిలో ఉచిత హెల్మెట్ల పంపిణీ
- కేఆర్ఆర్ ఫౌండేషన్‌కి పలువురి ప్రశంస



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కేఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత కోమటిరెడ్డి రజినీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లిలో గ్రామంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులతో కలిసి ఉచిత హెల్మెట్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ హెల్మెట్లను ఉపయోగించుకొని రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యతయుతంగా వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు నివారించిన వారవుతారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో హెల్మెట్ పంపిణీ చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవిరెడ్డి, ఉప సర్పంచ్, ఎంపీటీసీ ,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో జిల్లాకు నాలుగు పతకాలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఖమ్మంలో ఈనెల 25, 26న జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జిల్లాకు 1 వెండి పతకం, 3 కాంస్య పతకాలు వచ్చినట్టు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్ తెలి పారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పదివేల మీటర్ల పరుగు పందెంలో కళ్యాణి వెండి పతకం, అభిషేక్ కాంస్య పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో కల్పన కాంస్య పతకం, హై జంప్‌లో అశ్విని కాంస్య పతకాలు సాధిం చారన్నారు. వీరిని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, డివైఎస్‌ఓ నాగేందర్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పన్యాల రామే శ్వర్‌రెడ్డి, సంఘాల క్రీడా సంఘాల ప్రతినిధులు బండారుపల్లి శ్రీనివాసులు,రవీందర్ రెడ్డి, ఏర్వ అశోక్ , ఉప్పలయ్య, ప్రేమ్ నారాయణ, రంగనాథ్ ప్రభాకర్, కృష్ణ కుమార్, నిశంక్‌గౌడ్, లీలఆనంద్ తదితరులు అభినందించారు.

పేకాట స్థావరం పై దాడి..



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదు మందిని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ శనివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను రూ.21,490 ఐదు మోటార్ సైకిల్లు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని త్రీటౌన్ సీఐ భాను ప్రకాష్‌కు అప్పగించి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్సు ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. గ్రామాల్లోని ఫామ్ హౌస్లలో ఇండ్లలో పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన సోలిపేట సుజాత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మైసరాజు గారి తల్లి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఎంపీటీసీ సంగెపు స్వామి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మక్బూల్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, చౌకి బాను, వెంకటేష్ ,శేకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సంగారెడ్డి 2
ఆదివారం 28 మే 2023

బీబీపేటలో 15 నూతన సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని బీబీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన పదిహేను సీసీ కెమెరాలను డీఎస్పీ వెంకటరెడ్డి.. సర్పంచ్ రవీందర్‌రెడ్డి, కంగ్టి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌తో శనివారం కలిసి ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 పోలీస్‌లతో సమానమన్నారు. గ్రామాల్లో దుకాణం, హెూటల్ యజమా నులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని.. సీసీ కెమెరాల ద్వారా దొంగతనాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, స్థానిక గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, కల్హేర్ ఎస్సై ప్రశాంత్, కిషన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సాయిలు, ప్రవీణ్ రెడ్డి, వంశి రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమానికి తరలివెళ్లిన స్థానిక కుల బంధువులు

నవతెలంగాణ-సదాశివపేట



తెలంగాణ రాష్ట్ర పద్మశాలీలకు రంగారెడ్డి జిల్లా కోకాపేట్‌లో పద్మశాలి ఆత్మ గౌరవ భవనానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి శనివారం తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సదాశివపేట ప్రాంతానికి చెందిన పద్మశాలీ కుల బాంధవులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. కోట్లు విలువ చేసే భూమిని రాష్ట్ర పద్మశాలి ఆత్మగౌరవ భవనం కోసం కేటాయించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 2.5 ఎకరాల్లో ఐదు కోట్లతో రాష్ట్ర పద్మశాలి ఆత్మ గౌరవ భవనానికి భూమి పూజ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రంజిత్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ రమణ తదితరులు పాల్గొన్నారు.

నూతన జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన నరసింహగౌడ్

నవతెలంగాణ-అమీన్‌పూర్

సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ గౌడ్‌ను కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో అమీన్ పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



65శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల

65 శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలను మండల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. సబ్సిడీ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 30 కేజీల బస్తా ధర రూ.2407-50 కాగా సబ్సిడీలో రూ.1584-60 ఉండగా.. రైతు కేవలం రూ.842-70 మాత్రమే చెల్లిస్తే చాలు అన్నారు. అవసరం ఉన్న రైతులు పట్టేదారు భూమి పాస్‌బుక్, ఆధార్ కార్డ్, తీసుకొని మండల సహకార సంఘం కార్యాలయం వద్దకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు పి.సంజీవరెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎండి ఫయాజ్ షరీఫ్, ఆంజనేయులు యాదవ్, సీఈఓ లక్ష్మణ్, ఏఈఓ అస్మిత రైతులు తదితరులు పాల్గొన్నారు

వేద పాఠశాలలో ప్రవేశాలకు జూన్ 4న ఇంటర్వ్యూ

నవతెలంగాణ-సదాశివపేట

శ్రీ కోటి బిల్వ లింగేశ్వర శ్రీ గురు గంగాధర మహాస్వామి వేదాగమ పాఠశాలలో జంగమ విద్యార్థులు ప్రవేశం కోసం జూన్ 4(ఆదివారం) ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించి.. విద్యార్థులను ఎంపిక చేస్తారని శ్రీ షబ్ర శివయోగి శివాచార్య మహాస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వీరశైవ ఆగమ పరిషత్ సలహాదారు డాక్టర్ మహంతయ్య ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ జరుగుతుందన్నారు. వేద విద్యతోపాటు పాఠశాలలో చదువుకునే అవకాశం కూడా ఉంటుందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు మరియు పేర్లు నమోదు చేసుకునే విద్యార్థులు 4న ఉదయం 10 గంటల వరకు శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట తంగడపల్లిలో ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 9963540186, 9177360118 నెంబర్లను సంప్రదించాన్నారు.



పెండ్లికి పుస్తెమెట్టెలు సాయం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామానికి చెందిన డప్పు లక్ష్మి, వీరయ్య దంపతుల కూతురు ప్రవళిక వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ పుస్తెమెట్టెలు సాయంగా అందించారు. కార్యక్రమంలో పుట్టి భాస్కర్, విర్నాల సత్యనారాయణ, టీ.సాయి రెడ్డి,పుట్టి వీరస్వామి, వి.సుదర్శన్, టీ.నాగ శివారెడ్డి, డప్పు శ్రీకాంత్, డప్పు, యాదయ్య,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రమా బాయి 88వ వర్ధంతి



నవతెలంగాణ-మునిపల్లి

తన ఆరోగ్యాన్ని కోల్పోయిన, నలుగురు పిల్లల్ని కోల్పోయిన, ఆత్మస్థైర్యాన్ని కోల్పోని మహా గొప్ప ధైర్యశాలి మాతా రమాబాయి అంబేద్కర్ అని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేశ్ యాదవ్ అన్నారు. శనివారం రమా బాయి 88 వ వర్ధనతి సందర్భంగా కంకోల్‌లో ఆమె త్యాగాన్ని, పోరాటాన్ని గుర్తుచేసుకొంటూ ఆమె చిత్రపటానికి నివాళ్లర్పించారు.



జనుము విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని రైతు వేదికలలో సబ్సిడీపై జనుము విత్తనాలను రైతులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ,మండల వ్యవసాయ అధికారి శివకుమార్, వ్యవసాయ విస్తీర్ణాధికారులు సంగీత రహమాన్, స్నేహ కంకోల్ సర్పంచ్ విశ్వనాథం పాల్గొన్నారు.



మృతి చెందిన రిపోర్టర్ లింగం కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-మునిపల్లి

టేక్మాల్ మండలం తంపూలూరు గ్రామానికి చెందిన రిపోర్టర్ పోతురాజు లింగం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయమై తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ మునిపల్లి మండలం కంకోల్‌లో మాట్లాడుతూ.. లింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

హజ్ యాత్ర ఎంతో ప్రాముఖ్యమైంది

నవతెలంగాణ-జహీరాబాద్



మనిషి జీవితంలో హజ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ మెంబర్ మొహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఫ్రెండ్స్ గార్డెన్ కల్యాణ మండపంలో శనివారం 68 మంది హజ్ యాత్రికులకు ఏర్పాటు చేసిన శిక్షణా వైద్య పరీక్షలు, సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్‌తో కలసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో కనీసం ఒక్కసారైనా హజ్ యాత్రను పూర్తి చేసుకోవాలని నిర్ణయించుకుంటారన్నారు. ఆ విధమైన యాత్రకు మాజీ మంత్రి, తనయుడు రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ వైద్య పరీక్షలు, శిక్షణ, సన్మానం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ కూడా కలిసి రావడం అదృష్టంగా భావించాలన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన్వీర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర హజ్ యాత్ర కోసం అన్ని ఏర్పాట్లు చేసి పంపించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. పవిత్ర హజ్‌కు వెళుతున్న సోదర సోదరీమణులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రజానీకం లోక కల్యాణం కోసం ప్రత్యేకంగా ప్రార్థించాలని కోరారు. హజ్ యాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మౌలానా ముక్తి సాబీర్ ఖాసిం, మౌలానా ముక్తి సుబ్బూర్, మౌలానా ఆఫీస్ ఖూ ద్దూస్, అజీజుద్దీన్ ఖాద్రీలు శిక్షణ ఇచ్చారు. స్థానిక కమ్యూనిటీ వైద్యశాల సుపరిండెంట్ డాక్టర్ శేషు ,డాక్టర్ శశాంక్, డాక్టర్ సోహెల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహియోద్దీన్, మొగుడంపల్లి ఎంపీటీసీ మొహమ్మద్ ఖుత్బొద్దీన్, షబ్బీర్ మియా, తాజా మాజీ కౌన్సిలర్లు మోతీరం రాథోడ్, అబ్దుల్లా, జహంగీర్ ఖురేషి, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ యాకుబ్, నాయకులు అక్రం, ఇజ్రాయేల్ బాబీ, మొహమ్మద్ ఇబ్రహం, గౌస్‌మౌజన్, బిజీ సందీప్, మౌలానా సాబేర్ ఖస్మి, హాఫిజ్, ఆఫీస్ ముబీన్, మూవీస్, మాజీ పాన్ షాప్, ఖదీర్, అజిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షులు, అతహూర్ రహేమన్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి

- జలమండలి ఎం.డి దాన కిషోర్‌కు ఎమ్మెల్యే వినతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ మున్సిపాల్టీతో పాటు అమీన్పూర్ మండలం, పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో నెలకొన్న మంచినీటి సరఫరా సమ స్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే మహిపాల రెడ్డి జలమండలి ఎండి దాన కిషోర్‌ను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో ఎండి దాన కిషోర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే వివిధ అంశాలపై చర్చించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధి లో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు మంచినీటిని అందించేందుకు గాను ఇప్పటికే మూడు రిజర్వాయర్ల పనులు ప్రారంభించామని, వీటిని త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో సైతం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉచితంగా మంచినీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండీ దాన కిషోర్ త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్



సిర్గాపూర్ మండలం గౌడగామ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోళ్ల సంజీవ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. ఎన్నికల దగ్గర పడుతుండడంతో ముఖ్యమంత్రికి ఇప్పుడు గృహలక్ష్మి పథకం, పోడు భూములకు పట్టాలు గుర్తుకు వచ్చాయన్నారు. తొమ్మిదిన్నర యేండ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చని ఈ ముఖ్యమంత్రిని ప్రజలెవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు ఊపిరి ఆడడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, ప్రతీ పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. అంతేకాకుండా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ భృతి రూ.3016, ఖాళీగా ఉన్న 2లక్షల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఇస్తామన్నార. ఈ కార్యక్రమంలో సీనియర్ మండల నేతలు వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ అర్జున్, మాజీ ఎంపీటీసీ, జ్ఞానేశ్వర్ పాటిల్, రైతుసంఘం అధ్యక్షులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

41వ రోజుకు వీవోఏల సమ్మె





నవతెలంగాణ-వట్‌పల్లి

సమస్యల పరిష్కారానికి వీఏఓలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 41 రోజుకు చేరుకున్నది. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించే వరకు సమ్మెను ఆపబోమని వారు హెచ్చరిస్తున్నారు.

గత 41 రోజులుగా వీవోఏలు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వీఏఓలు పెద్దమ్మ తల్లి గుడి వద్దకు ర్యాలీగా బయలుదేరి బోనాలు తీసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా కనీసం వేతనం రూ.26 వేల చెల్లించాలన్నారు. స్వయం సహాయ సంఘాలకు వీఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలన్నారు. సంఘం సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి హార్హులైన వీవోఏలకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కోశాధికారి మల్లన్న, జిల్లా నాయకులు నరేందర్. విజయలక్ష్మి, లక్ష్మారెడ్డి, సక్కుబాయి, గంగుబాయి, సంజీవులు, కృష్ణ, జానీ ఖాన్, రాజు, లక్ష్మి, శశికళ, సువర్ణ, కవిత, అనిత, స్వప్న,హర్షియ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐకేపీ వీవోఏల సమ్మెలో పాల్గొని సీఐటీయూ సహాయ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించే వరకు పోరాడుతామన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలని.. సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టడంతో గ్రామాల్లో రోజువారీగా నిర్వహిం చాల్సిన బ్యాంకు రుణ లావాదేవీల పై ప్రభావం పడుతుం దని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఐకెపి వీవోఏల పోరాటానికి సీఐటీయూ(సిపిఎం) వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. వీవోఏల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి అండగా ఉంటూ.. వారితో కలిసి పోరాడుతామని సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వీవోఎల మండల అధ్యక్షులు సంజీవులు, సంగీత, శివాజీ, శ్రీను పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట



ఏ రాష్ట్రంలో లేనివిధంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎంపీపీ తోట యాదమ్మ, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్‌లు అన్నారు. సదాశివపేట పట్టణంలోని స్థానిక ఐ.బిలో సదాశివపేట పట్టణంలోని 17 మంది, మండలానికి చెందిన 33 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పేదింటి ఇంటి మేనమామగా రూ.100,116కానుక అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, అశోక్, చంద్రశేఖర్ లక్ష్మి, ఎంపీటీసీలు సునీత సుధాకర్, లలిత, హైమద్, మున్సిపల్ కౌన్సిలర్‌లు పిల్లోడి విశ్వనాథం, విద్యా సాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్,శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హార్టెక్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్ ఏవోకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

అక్రమంగా లాకౌట్ విధించి కార్మికుల పొట్టగొడుతున్న హర్టెక్స్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఏఓ మహిపాల్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ.. కార్మికులు వేతన ఒప్పందం చేయాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని అడిగినందుకు కార్మికులను బెదిరించడం కోసమే హర్టెక్స్ యాజమాన్యం లాకౌట్ విధించిందన్నారు. సమస్యలు పరిష్కరించకుండా 12 మంది కార్మికులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ఈ యజమాన్యం కార్మిక చట్టాలను ఏమాత్రం లెక్కచేయటం లేదన్నారు. కార్మిక శాఖ అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే యజమాన్యం లాకౌట్ ఎత్తివేసేటట్టుగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. యజమాన్యం దిగి రాకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనాలు కూడా కంపెనీలో లేవన్నారు. యజమాన్యంపై చర్యలు తీసుకొని కార్మికుల న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సంతోష్ కుమార్‌గౌడ్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్ దిగ్విజయానికి అందరూ సహకరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

వచ్చే నెల 10వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్‌ను దిగ్విజయం చేసేందుకు అన్ని శాఖల వారు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ సూరి కృష్ణ అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సూరి కృష్ణ కక్షిదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. జూన్ 10న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు, రాజీమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం పై వివరించారు. చిన్నపాటి విషయాలకు కోర్టుల చుట్టూ తిరుగకుండా, రాజీ మార్గంలో సమస్యను పరిష్కరించుకొని సమయాన్ని, డబ్బుని ఆదాచేసుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటీని సంప్రదించి, నిర్వహించే కౌన్సిలింగ్ లో పాల్గొని సమస్యను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అలాగే మళ్ళీ అవే కేసులు పునరావృతం కాకుండా చూడాలని న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్ లకు సూచించారు. అపరి ష్కృతంగా ఉన్న కేసుతో ఎవరైనా సతమతమౌతుంటే ఆయా మండల కేంద్రాల్లో ఉన్న న్యాయ సేవా సహాయ కేంద్రాలకు గానీ, స్థానిక మున్సిఫ్ కోర్టు గాని ఆశ్రయించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి పనులను పర్యవేక్షించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో విజయలక్ష్మి శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. రోజుకు రూ.272 వేతనం పడేలా పనులు చేయాలన్నారు. ప్రతీ కుటుంబం గ్రామీణ ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి 100 రోజుల పని దినాలను ఉపయోగించుకోవాలన్నారు. పనులు చేసే చోట ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవి ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలువురు కూలీలు మాట్లాడుతూ.. గతంలో మంచినీటి సౌకర్యం, గడ్డపార, మెడికల్ కిట్లు, అందుబాటులో ఉండేవని అలాగే గ్రామం నుంచి దూర ప్రాంతానికి వెళ్తే అదనంగా డబ్బులు ఇచ్చేవారని ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో తీసుకున్నదని.. కూలీలతో చేయించే పనుల నుంచి గ్రామంలో నిర్మాణ పనులకు బిల్లు చెల్లింపు వరకు అనేక మార్పులు చేసిందన్నారు. నేషనల్ ఇన్ఫర్మేషన్ (ఎన్ఐసి) రూపొందించిన పోర్టల్‌లో అన్ని వివరాలు నేరుగా అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వీరప్ప, టీఏ ఎం.శ్రీను, ఈసీ గణేష్ నాయక్, సర్పంచ్ నర్సింలు, విలేజ్ సెక్రటరీ మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకమైన సేవలు అందిస్తాం

- సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు, రైతులకు పారదర్శకమైన సేవలు అందించడంలో రెవిన్యూ యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ముందుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నిరంతరం పనిచేస్తామని సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులు సేవలు అందించడంలో ముందుంటామన్నారు. అనంతరం స్థానిక తాహసిల్దార్ దశరథ్ ఆర్డిఓ. రవీందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పటాన్‌చెరు



బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక ఓ పరిశ్రమలో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మనస్తాపనతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన చంచల్‌పేట శ్రీనివాస్(38) రుద్రారం గ్రామ శివారులో గల తోషిబా పరిశ్రమలో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్నాడు. గత ఆరు నెలల క్రితం శ్రీనివాస్ తల్లి మృతి చెందడంతో అంత్యక్రియలు, తన కుటుంబ అవసరాల నిమిత్తం అప్పు తీసుకున్నాడు. తర్వాత ఆ అప్పు తీర్చేందుకు శ్రీనివాస్ ఐడిఎఫ్‌సి బ్యాంకు లో పర్సనల్ రుణం తీసుకున్నాడు. తన ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో శ్రీనివాస్ రుణం యొక్క ఈఎంఐ గత కొంతకాలంగా చెల్లించలేదు. ఈ విషయంలో బ్యాంక్ సిబ్బంది శ్రీనివాస్‌కు ఫోన్ చేసి లోన్ ఈఎంఐ చెల్లించమని వేధించి. లోన్ చెల్లించినట్లయితే స్నేహితులకు, బంధువులందరికి బ్యాంకు ఖాతాతో పాటు ఆధార్‌ని బ్లాక్ చేస్తామని బెదిరించారు. దీంతో శ్రీనివాస్ మనస్తాపానికి గురై శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో తన ఇంట్లో దూలానికి ప్లాస్టిక్ పైపుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భర్త మృతికి బ్యాంకు సిబ్బంది వేధింపులే కారణమని మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు సీఐ వేణుగోపాల్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-గుమ్మడిదల


అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నరసింహారావు మాట్లాడుతూ.. అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దయిందని.. కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వాహనాల నుంచి వెంటనే ఖాళీ చేయించాలని కోరారు. ఈ నిరసనలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బ్రిడ్జీ పనులు పూర్తి చేయండి

నవతెలంగాణ-మనూర్

నాగల్గిగిద్ద మండలంలోని మోర్గి వద్ద కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు రెండేండ్ల క్రితం మొదలుపెట్టినప్పటికీ.. నేటికీ పూర్తి కాలేదు. పిల్లర్ వేసి.. పనులు చేయడం లేదు. దీంతో వర్షం కురిస్తే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వాహనాలన్నీ రోడ్డుపైనే నిలిచిపోతుండడంతో.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోర్గి మీదుగా బీదర్‌కు వెళ్ళే దారి ఇది ఒక్కటే కావడంతో.. తప్పనిసరిగా ప్రజలు ఈ రోడ్డుగుండానే ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. దీంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. బ్రిడ్జీ పనులు ప్రారంభించి ఏండ్లు గడుస్తున్నా.. పనులు మాత్రం ముందుకు సాగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వచ్చేది వర్షాకాలం కావడంతో.. తొందరగా బ్రిడ్జీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.



కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ ప్రభాకర్ శనివారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలు డీసీఎంలు వస్తున్నాయా అని సెక్రటరీ శోభ రాణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు పడుతున్నందున వడ్లను త్వరితగతిన తూకం చేయాలని ఆలస్యం చేయకూడదని సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రోజు కూడా వడ్లను తూకం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి, ఆపరేటర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

41వ రోజుకు చేరిన వీవోఏల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-చేగుంట

విఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని చేగుంట మండల పరిషత్ కార్యాలయాల వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏ ల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, వివోఎలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఓఏలు అనిత అరుణ, హారిక, రాజేశ్వరి, సరిత, కవిత, రజిత, నవీన్. ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముత్తైకోట గ్రామంలో బీజేపీ హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల పోరాటం ఉధృతం చేయాలన్నారు. మహాజన సంపర్క్ కార్యక్రమంలో భాగంగా జూన్ నెల మొత్తం ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. తెలంగాణలో అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు పథకాలను ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ బీజేపీ సీనియర్ నాయకులు ఎం.ఎల్.ఎన్ రెడ్డి, శ్రీపాల్, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల నవీన్ కుమార్,బిజెపి ఐటీ సెల్ కోర్ కమిటీ మెంబర్ బిక్షపతి, మెదక్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ సురేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా నాయకులు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల నాయకులు రమేష్, బ్రహ్మం, శివకుమార్ ,వెంకట్ పోచయ్య, మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యామ్ పోచయ్య గ శ్రీకాంత్, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నస్కల్ గ్రామంలో గ్రామ సభ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ కవిత రాజ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత రాజ్ మాట్లాడుతూ గ్రామంలో పలు అంశాలపై చర్చించారు. ఈ నెల 29 నుంచి కంటి వెలుగు కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలందరూ బెల్ట్ షాపులను మూసివేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, గ్రామ కార్యదర్శి వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

వైద్యాధికారిని సన్మానించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

ప్రజలకు అనునిత్యం డాక్టర్ అనిల్‌కుమార్ వైద్య సేవలు అందిస్తూ ప్రజల పక్షపాతిగా మారరని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కొనియాడారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి అద్భుతమైన వైద్య సేవలు అందించినందుకుగాను డాక్టర్ అనిల్ కుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఆయన సేవలను కొనియాడుతూ ఎంపీపీ మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో విశిష్ట సేవలను అందిస్తున్నారన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా సంతకాల దినోత్సవం



నవతెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ లైఫ్ సైన్స్ విద్యార్థులు కలకాలం తమ కళాశాల మిత్రుల జ్ఞాపకాలు నిలిచిపోవాలని సంతకాల దినోత్సవం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గణపతి తెలిపారు. ఈ సందర్భంగా ఫైనల్ ఇయర్ విద్యార్థులంతా తెల్లని నూతన టీ షర్టులపై ప్రిన్సిపాల్, తమకు బోధించిన అధ్యాపకులు, విద్యార్థుల సంతకాలను సేకరించారని తెలిపారు. వీటిని పది కాలాలపాటు భద్రంగా దాచుకుంటామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు దినకర్, రాజు, మురళి, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-నంగునూరు

నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్సై ఎల్.రాజు గౌడ్ తెలిపారు. ఓబులాపూర్ గ్రామానికి చెందిన నక్క ఐలయ్య తన జేసీబీ వాహనాన్ని మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన నగేష్ లింభాజీ జిందాలేకు ఏడు లక్షల ఇరవై వేల రూపాయలకు అమ్మాడు. అడ్వాన్స్‌గా రెండు లక్షల రూపాయలు ఇచ్చాడు. మిగతా ఐదు లక్షల ఇరవై వేల రూపాయలను 15 రోజుల్లో ఇచ్చి వాహనానికి సంబంధించిన కాగితాలు తీసుకెళ్తానని నమ్మబలికాడు. కొన్ని రోజులుగా జేసీబీని సిద్దిపేటలోనే నడిపాడు, నమ్మించి మోసం చేసి మాహారాష్ట్రకు తీసుకెళ్ళాడు. అనంతరం డబ్బులు ఇవ్వలేదని నమ్మించి మోసం చేశాడని ఐలయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

పేద పిల్లలకు బట్టల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న పేద పిల్లలకు తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్ వర్మ బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు లక్కరసు సుధాకర్ వర్మ, రాష్ట్ర కార్యదర్శులు పోతరాజు రమేష్ వర్మ, ఏరువ వెంకటేశ్వర్లు వర్మ, యువజన విభాగం అధ్యక్షులు ఏరువా బాలకృష్ణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మునిగడప యాదమ్మ-యాదయ్య కుమారుడు నాగరాజు వివాహానికి ఉప్పరి రమేష్, మైపాల్ పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సంద ర్భంగా వరడు, కుటుంబ సభ్యులు పుస్తె మట్టె లను అందజేసిన ఉప్పరి రమేష్, మైపాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్ టౌన్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పర్యావరణ అనుకూల జీవన విధానం (మిషన్ లైఫ్ - లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) పోస్టర్‌ను ఆనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, కాలుష్య నియంత్రణ మండలి సహాయ పరావరణ శాస్త్రవేత్త రవీందర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఏడూ అంశాలతో ముడిపడి ఉన్నదన్నారు. నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడడం, ఘన వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఈ-వెస్ట్ మేనేజిమెంట్ పద్ధతులు ప్రపంచమంతా సక్రమంగా పాటిస్తే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ఇది ఏ ఒక్కరితో సాధ్యం కాదని ప్రతి ఒక్కరు పాటించడం ద్వారా 2027 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 80 శాతం పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతామని ఆయన తెలిపారు. అనంతరం అధికారుల చేత పర్యావరణ అనుకూల జీవన విధాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యకమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

- ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కార్పొరేట్ ఆసుపత్రి సిబ్బంది గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. సీఎంఆర్ హాస్పిటల్ కండ్లకోయ సౌజన్యంతో శివ్వంపేట మండలం అల్లీపూర్ గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని మారుమూల ప్రాంతాలలోని పేద ప్రజలకు గ్రామాల చెంతకే వచ్చి ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్న సీఎంఆర్ ఆసుపత్రి సేవలు భేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్త, అల్లీపూర్ సర్పంచ్ పిట్ల సుగుణ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దస్రు నాయక్, చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ బాలమణి నరేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నింగ రాజు, నాయకులు సాదు చిన్న కృష్ణ,బైకని గోపాల్, మన్నే శివరాములు, చింతకింది గోపాల్, పుల్లేర యాదగిరి, నిమ్మల మల్లేష్, దొంతి వెంకటేష్, పుల్లేర నర్సిములు, సీఎంఆర్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఊరూరా చెరువుల పండగ

- జిల్లా మత్స్యశాఖ అధికారి రజిని



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు చేపల ఆహార పండుగ నిర్వహించనున్నామని జిల్లా మత్స్య శాఖ అధికారి రజిని తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లాలోని మత్స్య కార సహకార సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 8 న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని రజిని తెలిపారు. జూన్ 9, 10 తేదీలలో స్థానిక ద్వారకా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు చేపల దుకాణాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో మత్స్య సహకార సంఘాల సభ్యులు లైవ్ ఫిష్ (బ్రతికి ఉన్న చేపలు), పచ్చి చేపలు, కొర్రమీనులు, వివిధ చేపల ఆహార ఉత్పత్తులు, చేపల బిర్యానీ, రొయ్యల బిర్యానీ, చేపల పచ్చళ్ళు, ఫిష్ ఫ్రేయ్‌తో పాటు పాల ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రుచికరమైన చేపల పదార్థాలను ఆస్వాదించవలసినదిగా ఆమె కోరారు. అదేవిధంగా ఆయా గ్రామాలలోని సహకార సంఘాల మత్స్య కారులు తమ వలలతో బతుకమ్మల ఊరేగింపుతో చెరువుల వద్ద సహపంక్తి భోజనాలలో పాల్గొనాలన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొనాలని కోరారు. మత్స్యకారుల గుర్తింపు కార్డులకు సంబంధించిన సమాచారాన్ని కార్యాలయంలో తెలపాలని ఆయా సంఘాల అధ్యక్షులకు సూచించారు.

ధాన్యం తూకంలో మోసం చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

- తహసీల్దార్ మాకొద్దంటూ ఏకగ్రీవ తీర్మాణం



నవతెలంగాణ - చేగుంట

కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూకంలో రైతులను మోసం చేస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చేగుంట ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయపల్లి, పోతనపల్లి, పోతాశెట్టిపల్లి, కసంపల్లి, గ్రామాలు ఇటీవల మాసాపేట మండలంలో కలిశాయి, అయితే గ్రామ రైతులు పండించిన ధాన్యాన్ని ఉమ్మడి చేగుంట మండలం చంద్రాయపేట శ్రీ వెంకటరమణ రైస్ మిల్ యజమాని పబ్బ శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం ట్రాక్టర్ల ద్వారా తీసుకొస్తే రైతులను బండ బూతులు తిడుతున్నారని, సభలో సర్పంచ్ తెలిపారు. అలాగే పిఎసిఎస్ కొనుగోలు సెంటర్లలో భారీగా అవకతవకలకు పాల్పడుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులను తిట్టడం సరైన పద్ధతి కాదని, అలాగే కొనుగోలు కేంద్రాలలో భారీగా అవతలకు పాల్పడుతున్నారని, కొనుగోలు కేంద్రాల అధికారులు, వారి విధులను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ ప్రొసీడింగ్స్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేయడం సరైనది కాదని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద లంచం తీసుకొని వారికి పట్టా పాస్ బుక్కులు కల్పిస్తున్నారని ఆరోపించారు. కేవలం ప్రొసీడింగ్స్ తోనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, తహసీల్దార్ పై మండిపడ్డారు. అలాగే స్థానిక తహసీల్దార్‌పై ఈ తహసీల్దార్ మాకొద్దు అని సాధారణ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయిపల్లి, కసాన్పల్లి, పోతనపల్లి ,పోతన శెట్టిపల్లి, గ్రామాల రేషన్ కార్డులు ఆన్లైన్‌లో నమోదు కావడం లేదని ప్రజాప్రతినిధులు తెలపగా తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి వారి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ ,ఎంపీడీవో ఆనందమేరి, ఆర్ఐ యాదగిరి యాదవ్, పశువైద్యాధికారి ఇన్చార్జి రామకృష్ణ, ఐకెపి ఎపిఎం లక్ష్మి నరసమ్మ, ఎంఈఓ బుచ్చ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ వెంకటేష్, పి ఆర్ ఏ ఈ, సీనియర్ అసిస్టెంట్ విజయ్, లైబ్రరీ అధికారి అర్చన, వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి గ్రామం వద్ద నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. కాంగ్రెస్ బీజేపీ నాయకుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధిలో వెనుకంజలో ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాగుతుందన్నారు. చెరువులు కుంటల మరమ్మత్తులతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తమ పంటలలో అధిక దిగుబడిని సాధిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వడంతో పాటు నిరుపేదలందరికీ బియ్యం పంపిణీ చేస్తుందని అభివృద్ధి పనుల గురించి వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం రైతు భీమా రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. నూతనంగా గృహాలు నిర్మించుకునే వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ జడ్పీటీసీ విజయరామరాజు మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్ ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్ దత్తు రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వి వేణుగోపాల్మా గౌడ్జీ ఎంపీపీ బాసడ రాజు ఆయా గ్రామాల సర్పంచులు రాములు, నరేష్, సరిత మలేష్ రమ్య అశోక్ నాయకులు మాణిక్ రెడ్డి, సంతోష్, గంగారం, బక్క రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

65 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు

- ఇన్‌చార్జి ఏవో సాయికుమార్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు 65% సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలను శనివారం అందుబాటులోకి వచ్చాయని ఇన్చార్జి ఏవో సాయికుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పిఎసిఎస్ సొసైటీ ద్వారా రైతులకు 65 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తుందన్నారు. ఈ పచ్చి రొట్టె విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని సూచించారు. 65 శాతం సబ్సిడీ పోను 30 కేజీల జీలుగ బస్తా ధర 842. 70, ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు 40 కేజీల జనుము బస్తా ధర 1225, పచ్చిరొట్ట విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క భౌతిక, రసాయన స్థితి మెరుగు పడటతో పాటు గా సేంద్రీయ కర్బన పదార్థం పెరిగి పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు వానపాముల సంతతి పెరిగి భూసారం పెరుగుతుందన్నారు. తద్వారా రైతుల పంట దిగుబడి పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పచ్చి రొట్టె వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట ఎరువు లభిస్తుంది 10 కిలోల నత్రజని, 15 కేజీల బాస్వరం. 50 కేజీల ఫొటోస్ భూమిలో కలుస్తుందన్నారు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి భూమి గుల్లగా మారి నీళ్లలోనికి నీరు ఇంకె గుణం పెరుగుతుందని నేలలో సేంద్రియ పదార్థం పెరగడం వలన సూక్ష్మజీవులు వృద్ధి చెంది జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదక సమస్యని పెంచుకుంటుందన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయన్నా రు. కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడుతుందన్నారు . ఎకరానికి 12 నుంచి 15 కిలోల పచ్చి రొట్ట విత్తనం అవసరం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన, పిఏసిఎస్ సీఈవో సిద్దయ్య రైతులు పాల్గొన్నారు.

రామా బాయ్ గొప్ప త్యాగశీలి

- స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రమేష్



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భార్య రామాబాయ్ గొప్ప త్యాగశీలి అని పలువురు కొనియాడారు. శనివారం నర్సాపూర్‌లో రామాబాయ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రమేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ చదువుకోసం ఇతర దేశాలకు వెళితే కుటుంబాని తన భుజాలపై మోస్తూ , తినడానికి తిండిలేక అనేక అవస్థలు పడుతూ పిల్లలను పోషిస్తూ అంబేద్కర్‌కు ధైర్యంగా నిలిచారన్నారు. అంబేద్కర్‌కి భార్య కంటే ఒక తల్లిలా అర్థం చేసుకుని నడిపించిన మహాత్మురాలు అని గుర్తుచేశారు. తన పిల్లలకు తినబెటే స్తోమత లేకున్నా అంబేద్కర్ చదువులకు సరిపోయే డబ్బులు పంపించి ప్రపంచానికే మేధావిని అందించిన గొప్ప భార్యగా కీర్తిని అందుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వహీద్ , రఫీ రాష్ట్ర నాయకులు, దళిత బహుజన ఫ్రెంట్ జాతీయ అధ్యక్షులు శంకర్ , జిల్లా అధ్యక్షులు సంజీవులు , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తప్పవు

- భూగర్భ వనరుల శాఖ ఏజీఎం దినేష్



నవతెలంగాణ-వెల్దుర్తి

అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని భూగర్భ వనరుల శాఖ ఏజీఎం దినేష్ అన్నారు. శనివారం మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామ శివారులో గల 914 సర్వే నెంబర్ల భూమిలో గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు బొమ్మరం గ్రామ శివారులో పరిశీలించడం జరిగిందన్నారు. మాసాయిపేటతో కలిసి తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించడం జరిగిందన్నారు. వెంటనే తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని కొలతలు వేసి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న మన ప్రెస్ క్లబ్



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండలం తంపులూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ పోతురాజు లింగం(30) గత వారం రోజులుగా అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. న్యూస్ ఛానల్, న్యూస్ ఇండియా పత్రికలో లింగం రిపోర్టర్‌గా పని చేశాడు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు టీఏజెఎఫ్ యూనియన్ మండల అధ్యక్షునిగా లింగం తమ బాధ్యతలను కొనసాగించారు. మండలానికి చెందిన రిపోర్టర్లు టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తంపులూర్‌లోని లింగం నివాసం వద్ద వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిపోర్టర్ లింగం కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పాల్గొన్నారు.

రైతుల ఘోస ఎమ్మెల్యేకు పట్టదా

- బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో, ట్రాఫిక్‌కు అంతరాయం
- ధాన్యం కొనుగోలు లేక లారీల కొరతతో రైతుల ఘోస
- స్వల్ప ఉద్రిక్తత, నాయకులు అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు
- కారు అద్దాలు ధ్వంసం, భారీగా నిలిచిపోయిన వాహనాలు



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అమ్ముకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. వెంటనే ధాన్యం తరలించడానికి లారీల కొరత తీర్చాలని ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. నర్సాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలంటు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ భీష్మించుకు కూర్చున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నెలరోజులపాటు పడిగాపులు కాస్తున్న ఎమ్మెల్యేకు రైతుల ఘోష పట్టదా అని అన్నారు. ధాన్యం తరలించడానికి లారీల కొరత ఉన్నా ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రైతులు సమస్యలు పరిష్కరించేంతవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది . దీంతో సీఐ షేక్ లాల్ మదార్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళనకారులు వినకుండా రోడ్డుపై బైఠాయించారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడడంతో. సీఐ షేక్ లాల్ మదార్ ఆందోళన చేస్తున్న మురళి యాదవ్‌ను, వాల్దాస్ మల్లేష్ గౌడ్ ను అరెస్టు చేసి పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. బీజేపీ నాయకులతో పాటు రైతులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఐ షేక్‌లాల్ మదార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పద్య రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన అంజయ్య గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా సిపి బ్రౌన్ సేవా సమితి బెంగుళూరు వారు ఎన్టీఆర్ జీవిత చరిత్రపై జాతీయ స్థాయిలో శతక పద్య పోటీలు నిర్వహించగా, సిద్దిపేటకు చెందిన అవధాని బండకాడి అంజయ్య గౌడ్ శతక పద్య రచనకు రూ 3వేలు నగదు బహుమతికి ఎంపికైనట్లుగా సిపి బ్రౌన్ సేవాసమితి తెలిపారు. అవధానిగా ఖ్యాతి గడిస్తున్న అంజయ్య గౌడ్ జాతీయ స్థాయి శతక పద్య పోటీలలో బహుమతికి ఎంపిక కావడం పట్ల జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట కవులు ఐతా చంద్రయ్య, ఎన్నవెళ్ళి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, సింగీతం నరసింహారావు, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, డాక్టర్ సుధాకర్, యాడవరం చంద్రకాంత్, ఆదిమూలం చిరంజీవి, నీలం గురువయ్య, రాజేందర్, ఎడ్లలక్ష్మి మచ్చ అనూరాధ, జెగ్గారి నిర్మల తదితరులు అభినందనలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుకు చెందిన త్రిపురేశ్వర్‌కు రూ 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆదుకునేందుకు సహనిధి ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు, సైనాసమీర్, కౌన్సిలర్ రజిత గౌడ్, అత్తిలి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ మతిన్, నాయకులు నర్సింగరావు, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు



వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన చైర్‌పర్సన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 17,18, 20వ వార్డులలో శనివారం మున్సిపల్ చెర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తలుగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. రోడ్లమీద భవన నిర్మాణానికి సంబంధించిన చెత్తను వేయకూడదని, వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో వీధులన్నీ శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ సాయి ప్రణీత్ , కౌన్సిలర్స్ వల్లపు రాజు , మిర్యాల రమేష్ , వాల సుప్రజ , కో ఆప్షన్ మెంబర్ అయుబ్, జాలిగాం శంకర్ , రవికుమార్ , ఆఫీసర్స్ రాజు,శివకుమార్,సతీష్,ఆర్ పి లు రజిత,పద్మ ,వెంకట లక్ష్మీ, సారయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటను అంతర్జాతీయ స్థాయిలో నిలపడం అభినందనీయం

- ప్రముఖ దంత వైద్యులు అరవింద్ కుమార్‌ను సన్మానించిన మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రముఖ దంత వైద్యులు అరవింద్ కుమార్ సిద్దిపేట పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలపడం అభినందనీయమని మంత్రి హరీశ్ రావు కొనియాడారు. ఆఫ్రికా దేశంలోని స్కూల్ ఆఫ్ డెంటిస్ట్రీ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అండ్ హెల్త్ సైన్స్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన డెంటల్ ఫైనల్ పరీక్షల నిర్వహణలో పాల్గొని తిరిగివచ్చిన సిద్దిపేటకు చెందిన తెలంగాణ డెంటల్ హాస్పిటల్ దంత వైద్యులు అరవింద్ కుమార్‌ను మంత్రి హరీశ్ రావు శనివారం శాలువ కప్పి అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మంత్రి హరీశ్ రావుని డాక్టర్ అరవింద్‌కుమార్ కలిశారు. అరవింద్ కుమార్‌ను శాలువా కప్పి మంత్రి అభినందించారు. సిద్దిపేట జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవల్లో నిలపడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కొనసాగించి జిల్లాకు మరింత మంచి పేరును తేవాలని మంత్రి సూచించారు.

వీవోఏల నిరసన











వంటావార్పుతో ..

నవతెలంగాణ-మిర్‌దొడ్డి

వివోఏల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని వివోఏల మండల అధ్యక్షురాలు యమున మహేష్‌లు అన్నారు. కనీస సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని నిరసిస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుని వివోఏ లను ఇప్పుడు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వివోఏల నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు, వివోఏలకు కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వివోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వివోఏలు చేసిన కృషి రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోవడం బాధాకరమన్నారు. సంవత్సరాల తరబడి మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వివోఏ లకు కేవలం రూ.3900 గౌరవ వేతనం సేర్ప్ ద్వారా చెల్లించి ప్రభుత్వం వివోఏలకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వివోఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వివోఎల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించే సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, లావణ్య పద్మ స్వప్న, మంగమ్మ, సుమలత, భూపాల్ పావని, లక్ష్మి పలువురు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులు పెట్టుకొని..

నవతెలంగాణ-దౌల్తాబాద్

కనీస వేతనాలను చెల్లించాలని తొమ్మిది రోజులుగా వీఏవోలు చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం చెవిలో పువ్వులు పెట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వీప వోల మండల అధ్యక్షుడు సంద యాదగిరి మాట్లాడుతూ ఐకెపి వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు అందించడంతోపాటు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, ప్రమాద భీమాగా రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. అర్హత గల వివోఏ లకు సీసీగా ప్రమోషన్ ఇవ్వాలని, విఓఏలకు ఐడి కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ హెచ్ జి లకు వీఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలని, మహిళా సంఘాలకు రుణమాఫీ చేయాలన్నారు. రివాల్వరింగ్ ఫండ్ ఇవ్వాలని కోరారు. పని భారంతో విఓఏల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. వివోఏ ల సమస్యల పట్ల ప్రభుత్వం ఇకనైనా తొందరగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏ లు కవిత,అనిత, రజిత, నవణీత, సంగీత, శివలక్ష్మిబాల్ రెడ్డి, ఎహేందర్, సురేందర్, భిక్షపతి, గోపాల్ నాయక్ , ఆయా గ్రామాల విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తూ ...

నవతెలంగాణ-గజ్వేల్

ఐకెపి వివోఏల ను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, వివోఎల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వీఆర్‌వోఏలు దుకాణాలలో బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా వేతనాలు పెంచలేదని అన్నారు. తెలంగాణ మంత్రులు ఉప ఎన్నికల సందర్భంలో వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ సమైక్య సంఘాల ద్వారా, మండల సమైక్యల ద్వారా వివోఏలకు జారీ చేసిన షోకాస్ నోటీసులను వెనకకు తీసుకోవాలని, ఏపీఎం, సీసీల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు వెంకటచారి వివోఏలు నిఖిత, రుక్మిణి షౌకత్ బిక్షపతిలత రేణుక కర్ణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ ..

నవతెలంగాణ-కొండపాక

వివోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కొండపాక అంబేద్కర్ చౌరస్తా వద్ద బతుకమ్మలు పెట్టి ఆట ఆడుతూ నిరసన తెలిపారు. ఈ ధర్నా సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సెర్ప్ సంస్థలో 20 సంవత్సరాలగా గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదిలక్షలు సాధారణ, ఆరోగ్య భీమా కల్పించాలని, ఆన్లైన్ పనులు రద్దు చేయాలని, ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పేద,నిరుపేద మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, ఎదగడానికి అహెూరాత్రులు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. మహిళా గ్రూపులకు అన్ని రకాల లోన్స్ ఇప్పిస్తూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. వివోఏల సమస్యల పరిష్కారానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏల సంఘం జిల్లా నాయకులు తలపాక కిష్టయ్య,నాయకులు చంద్రకళ రేణుక మహాలక్ష్మి పుష్ప బాల్ లక్ష్మి లావణ్య పద్మ నాగలక్ష్మి రేణుక దొమ్మాట యాదయ్య శంకర్ రాములు సందీప్ నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు

వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-దుబ్బాక

మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకనుకూలంగా విఓఏలకు కనీస వేతనంగా రూ.26 వేలను చెల్లించాలన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో వీఎఓ లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఐకెపి, విఓఏలకు కనీస ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. శిరీష, జమున, పద్మ, రుక్మిణి, కవిత, రాధిక, మల్లీశ్వరి, బాబు, సత్యపాల్, రవి ఉన్నారు.

వేసవి దుక్కులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

వేసవి దుక్కులపై ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని రైతు వేదికలో శనివారం దుక్కులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ జె.విజయ్, ఏడీఏ టీ. రాధిక మాట్లాడుతూ వేసవి దుక్కుల వల్ల నేలలోని గట్టిపొరలు విడిపోయి నేల గుల్లబారి నీటిని పీల్చుకునే శక్తి పెరిగి నేలలో తేమ శాతం పెరుగుతుందని తెలిపారు. భూమి లోపల ఉన్న కలుపు మొక్కలను వేర్లతో సహా పెకిలించి వేయడం వల్ల గరిక, తుంగ వంటివి నశిస్తాయని, చీడ పీడల ఉధృతి తగ్గుతుందని సూచించారు. వర్షపునీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకిపోవడం వల్ల నేలకోతను తగ్గించవచ్చున్నారు. భూమిలో ఉన్న అవశేషాలు కుళ్ళి సేంద్రియ ఎరువుగా తయారై భూసారం పెరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.పల్లవి ఎంపిటిసి సుల్తాన, రైతు సమితి కో ఆర్డినేటర్ నాగేశ్వర్, ఎఓ అఫ్రోజ్, ఎఇఓ సారిక, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి భవిష్యత్తు బీఆర్ఎస్వీతోనే

- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మేరుగు మహేష్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

విద్యార్థి భవిష్యత్తు బీఆర్ఎస్వితోనే సాధ్యం అవుతుందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగ ఆత్మీయ సమావేశం మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి యువతకు అన్ని రకాలుగా విద్య అవకాశాలతో పాటు ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రభుత్వం అని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఉచితంగా అన్ని పోటీ పరీ క్షలకు సంబంధించిన కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థి యువతకు ఉ ద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు, వెంక టాపూర్ గ్రామంలో విద్యార్థులకు గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు ఫర్నిచర్ అందించి స్టడీ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ మల్లయ్య, ఎంపీటీసీ ఎర్ర ఎల్లం, మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, అరవింద్‌రెడ్డి, డబ్బేట మహేష్, దేవేందర్ రెడ్డి, రాజ్ మహమ్మద్, దండ్ల పరశురాములు, గోపన్ చంద్రం, హర్షవర్ధన్, రాజు, పరమేశ్వర్, నాగేందర్, వెంకటేష్, శేఖర్, రాజశేఖర్.

30న టెన్నికాయిట్ సీనియర్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట

టెన్నికాయిట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సీనియర్స్ పురుషులు, మహిళల క్రీడాకారుల ఎంపికలు మే 30న ఉదయం 8.30 గంటలకు స్థానిక గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, డిగ్రీ కాలేజ్ వద్ద జరుగుతాయని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కాటం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజ్ కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్పోర్ట్స్ యూనిఫాంలో, ఆధార్ కార్డు జిరాక్స్, ఎస్ ఎస్ సి మెమో, బోనాఫైడ్ తో ఉదయం 8.30 గంటలకు సిద్దిపేటలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంకు హాజరు కావాలని, వివరాలకు 9393381627, 9440036878 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు వచ్చేనెల జూన్ 2 నుంచి 4 వరకు రంగారెడ్డి జిల్లా వెల్లల్‌లో జరిగే 7వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

పూసల సమర శంఖారావం విజయవంతం చేయాలి

- సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రకోళ్ల యాదగిరి



నవతెలంగాణ -దౌల్తాబాద్

పూసల గోడును ప్రభుత్వానికి వినిపించేందుకు మే 28న కరీంనగర్‌లో నిర్వహించే పూసల సమర శంఖారావం సభను విజయవంతం చేయాలని పూసల సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రకోళ్ల యాదగిరి కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేదికగా పూసల కుల సమస్యలతో పాటుగా ఎంబీసీ, డిఎన్టి సాధనకై పూసల సమర శంఖారావం వాసరా గార్డెన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పూసల కులస్థుల సమస్యలు పరిష్కారం కావాలని డీఎస్టీలో, ఎంబీసీలో చేర్చాలని ఈ సభ ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా నుంచి అధిక సంఖ్యలో పూసల కులస్థులు పాల్గొని సభతో ఐక్యతను చాటి సమస్యల పరిష్కారం దిశగా ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడం కోసం కూడా ఉపయోగపడుతుందన్నారు.

చెరువుల కాలువలకు భూసేకరణ ముమ్మరం చేయాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-గజ్వేల్

జిల్లాలోని రిజర్వాయర్‌ల ద్వారా చెరువులు నింపడానికి నిర్మించనున్న కాలువల భూ సేకరణను ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. శనివారం గజ్వేల్ ఐఓసీలో నీటిపారుదలశాఖ, రెవెన్యూ, సర్వే అధికారులందరితో ఏఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతులకు మేలు చేయడానికి పెద్ద ఎత్తున రిజర్వాయర్‌లను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. జిల్లాలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి రిజర్వాయర్‌ల నుంచి తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా జిల్లాలోని ప్రతి చెరువులో నీటిని నింపడానికి కావలసిన భూసేకరణను మండలాల వారిగా అధికారులతో చర్చించారు. భూసేకరణ ప్రక్రియలో రెవెన్యూ, సర్వేయర్‌ల పాత్ర కీలకమన్నారు. ప్రతి గ్రామంలో ఏ ఒక్క చెరువు కుడా ఎండకుండా ఎండాకాలంలో సైతం నీటితో కలకలాడితే రైతులకు ఎంతో మేలు చేసిన వాళ్లమవుతామన్నారు. గ్రామాల్లో మండల తహసీల్దార్, సర్వేయర్లు ఆర్డీఓల సహకారంతో కాలువల భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సర్వేయర్ అందించిన భూసేకరణ సంబంధిత ఇరిగేషన్ అనుమతులను వెంటనే తహశీల్దార్‌లకు అందించిన వెంటనే రైతులకు నష్ట పరిహారం అందజేసి భూమిని ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన జరగాలని సూచించారు. అధికారులు పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురైన పక్కా ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీఓలు రమేష్ బాబు, విజేందర్ రెడ్డి, గడా ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, గజ్వేల్ ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణు, ఎడి సర్వేల్యాండ్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులను ఆదుకుంటాం.

సమావేశానికి ముందు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ఆర్ఏఆర్ కాలని వాసులు కాలనీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం, ఓపెన్ ప్లాట్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించి అన్నింటిని అతి త్వరలో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

మే 29న చలో హైదరాబాద్

- వివోఎల సమస్యల పరిష్కారం కోసం మే 29న చలో హైదరాబాద్
- సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వివోఏలను సమస్యల పరిష్కారానికి మే 29న నిర్వహించతలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముస్తాబాద్ చౌరస్తాల ఐకెపి వివోఏలు నిర్వహిస్తున్న సమ్మెకు శనివారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐకేపీ వి వో ఏ లు 41 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. అందుకే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వివోఏలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. వివోఏలకు రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఉమ్మడి మండల అధ్యక్షులు రాజు, నర్సింహా రెడ్డి, లక్ష్మయ్య, వంశీ, శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్, క్రాంతి కుమార్, మల్లేశం, చంద్రకళ, లావణ్య, సుష్మ, బాలమణి, అనిత, అనురాధ, సుజాత, మంజుల, హరిక, తదితరులు పాల్గొన్నారు.

నర్సన్నపేటలో గ్రామ దేతలకు బోనాలు




నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో గ్రామదేవతలకు బోనాల పండుగలను గత నాలుగు రోజుల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు చప్పుల్లతో, జమిడిక మోతలతో, పోతరాజుల విన్యాసాలతో, శివసత్తుల శిగాలతో బోనాలను ఊరేగిస్తూ గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథి మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ దంపంతులు హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి తగు జాగ్రత్తలు తీసుకుంటూ అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటి సభ్యులు పూడెం శ్రీనివాస్ రెడ్డి, కానుగంటి మహేందర్ రెడ్డి, కానుగంటి మాధవరెడ్డి, కానుగంటి ఎల్లారెడ్డి, బూకల పర్వతాలు , కానుగంటి మహిపాల్ రెడ్డి, పూడెం జశ్వంత్ రెడ్డి, పూడెం స్వామి రెడ్డి, శేకటి ఐలయ్య, పరమేశ్వర్ రెడ్డి, వి. ప్రభాకర్ రెడ్డి, వి.రాంరెడ్డి, యం. తిరుపతి, వి.యాదవ రెడ్డి, భాస్కర్ యాదవ్, వై. వెంకటేష్ యాదవ్, యం. మధుసూదన్ రెడ్డి, కె.మహేందర్ రెడ్డి, కె.మహిపాల్ రెడ్డి, యం. మల్లారెడ్డి, జె.బాబు యాదవ్, బి.వెంకటేష్ యాదవ్, యన్. నర్సింలు యాదవ్, యన్. ఐలయ్య యాదవ్, బి. శ్రీశైలం యాదవ్, యన్. బాలయ్య యాదవ్, ఆర్. వెంకటస్వామి గౌడ్, వై. కనకయ్య ముదిరాజ్, ఆర్. సత్యనాయణ ముదిరాజ్, బాలనర్సయ్య, తదితరులున్నారు.

బావిలో పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-నంగునూరు: మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో ఓ వృద్ధురాలు శుక్రవారం ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. ఎస్ఐ ఎల్.రాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దేవులపల్లి మల్లవ్వకు (75) కళ్ళు సరిగా కనబడవు. ఇంటిలో బాత్రూం లేకపోవడంతో ఈ నెల 26న తన ఇంటి నుంచి బహిర్భూమి కోసం బయటకు వెళ్లిందన్నారు. ప్రమాదవశాత్తు కాలుజారి గొల్లవారి వ్యవసాయ బావిలో పడడంతో మరణించిందన్నారు. మృతురాలి కుమారుడు కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని రాజగోపాల్ పేట ఎస్సై ఎల్.రాజు గౌడ్ తెలిపారు.

గ్రామాల్లో బీఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశాలు



నవతెలంగాణ-నంగునూరు:

సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలంలోని ఖానాపూర్, అంక్షాపూర్, నాగరాజుపల్లి గ్రామాలలో శనివారం బీఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. మండల బీఆర్ఎస్వీ అధ్యక్షులు గోవిందారం రవి అధ్యక్షతన జరిగింది. బీఆర్ఎస్వీ మండల పరిశీలకులు భూక్యా బిక్షపతి నాయక్, అధ్యక్షులు గోవిందారం రవితో కలిసి మాట్లాడారు. మంత్రి హరీష్ రావు ప్రతిక్షణం ప్రజల్లో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలోని సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పినికేసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అయిలేని సతీష్ గౌడ్, పాకాల బాబు,తేలు శ్రీశైలం,శ్రీనివాస్ గౌడ్,మల్లయ్యలు పాల్గొన్నారు. ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో అంక్షాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా శ్రీనివాస్, ఖానాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ప్రసాద్, నాగరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా అనిల్ రెడ్డి, 18 మందితో పూర్తి కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, మండల ఉపాధ్యక్షులు అప్పాల శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ యాదవ్, మల్యాల నరేష్ యాదవ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శులు దేవులపల్లి కృష్ణ,పెంబర్తి అనిల్ యాదవ్, శనిగరం రాజు, కాయిత కిట్టు,తాటోజు శ్రీనివాస్,కొలిపాక బాబు,సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తేలు రఘు,శ్రీకాంత్, రాజు, భరత్, శ్రీకాంత్ రెడ్డి, రాము,రవి,శివ బాబు, లక్ష్మణ్,స్వామి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంసెట్ ఫలితాల్లో 'గీతాంజలి' విజయభేరి











నవతెలంగాణ-గజ్వేల్

ఎంసెట్ - 2023 ఫలితాల్లో సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గీతాంజలి జూనియర్ కళాశాల విజయభేరి మోగించింది. రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకుల పంట పండించి, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా గ్రామీణ ప్రాంతంలో కూడా మంచి ర్యాంకులు సాధిస్తామని మరోసారి తన సత్తా చాటుకున్నది. తమ పిల్లల భవిష్యత్తుకు వెలుగు దివ్వెగా భావిస్తూ తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను సజీవంగా నిలిపింది. గీతాంజలి కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అందించిన తర్ఫీదుతో 28 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు సాధించారు. మెడికల్ , అగ్రికల్చర్ విభాగంలో పి. అభిజ్ఞ 4120 ర్యాంకు సాధించి నియోజకవర్గ టాపర్‌గా నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో కె.హర్షవర్ధన్‌రెడ్డి 12950వ ర్యాంకు, జి.అనిల్ 17218వ ర్యాంకు సాధించారు. మెడికల్, అగ్రికల్చర్ విభాగంలో రెహాన్ నవీద్ 17454 వ ర్యాంకు సాధించాడు. అలాగే ఎం. శ్రీజ 21358, రోష్న అంజుమ్ 22105, పి. జగన్ రెడి, 27142, బి.స్వాతి 27154, సీహెచ్. శివకుమార్‌రెడ్డి 28357, ఎండి. అబ్దుల్ రఖీబ్ 30409, జె.వీణ 31897, సానియా 32122, సానియా 32546, ఎం. ఆనంద్ 34554, హిమాన్షు 35000, జె. అఖిల 35817, సిహెచ్. జాహ్నవి. 36057, సమీరా అంజుమ్ 36090, కె.ప్రశాంత్ 37728, ఎన్. కీర్తన 41223. ఎస్. రాంచరణ్ 175, కె.పి. ఆకాంక్ష 43432, సిహెచ్. పూజరెడ్డి 44238, ఎం. అశ్రిత్ 45879, ఎం. సాహితి 46489, ఎం. పావని 53216, సిహెచ్. మానస మాధురి 58802, ఎస్. విష్ణువర్ధన్ 60704 ఉత్తమ ర్యాంకులను విద్యార్థులు సాధించి గీతాంజలి కళాశాల కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక, అత్యున్నత ర్యాంకులు సాధించడం గీతాంజలి కళాశాల విద్యార్థులకు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

పటిష్ట ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణతోనే సాధ్యం

వి. మధుసూధన్‌రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల డైరక్టర్

పటిష్టమైన ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్ల గీతాంజలి కళాశాల మంచి ఫలితాలు సాధించిందని గీతాంజలి విద్యాసంస్థల డైరక్టర్ వి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. మార్చి 2023 ఇంటర్ ఫలితాల్లో కూడా మంచి ఫలితాలు సాధించి మహెూన్నత ర్యాంకులతో రాష్ట్ర స్థాయిలోనే ముందంజలో ఉందన్నారు. అలాగే ఎంసెట్-2023 ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించడంతో పాటు తమ అత్యుత్తమ విద్యాబోధనతో విద్యార్థుల విజయానికి పునాదు వేసిన బోధన, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.